


అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




సంపుటి - 2 సంచిక -31 ఆదివారం 30 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం



☛ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా నిర్మాణాలు ☛భూసేకరణకు వెనకాడకుండా రోడ్లు ☛అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి29(జర్నలిస్ట్ వార్త):**

హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట బూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైద రాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడు తున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన**మిగతాది** 2లో...



# ఉచిత పథకాలతో రాష్ట్రాలు దివాలా...

- జీతాలు ఇవ్వడానికే కష్టంగా మారిన పరిస్థితి
- ఓట్ల కోసం ఫ్రీ పథకాలు సరైనవి కావు
- భవిష్యత్‌లో మళ్లీ అప్పులు పుట్టని పరిస్థితి
- ఏకకాలంలో ఎన్నికలు దేశానికి శ్రేయస్కరం
- ఇందిరాగాంధీ ప్రభుత్వాలను కూల్చడంతోనే అడపాదడపా ఎన్నికలు
- విజయవాడ సదస్సులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**హైదరాబాద్,మార్చి29(జర్నలిస్ట్ వార్త):** ఫ్రీ పథ కాలతో ఉద్యోగులకు జీతాలుకూడా చెల్లించలేని దుస్థితికి తెలుగు రాష్ట్రాలు వచ్చాయని, అప్పులు తీర్చే మార్గాలు చూపకపోతే కొత్తగా అప్పులు ఇవ్వని పరిస్థితి రావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. అన్నీ ఫ్రీ.. ఫ్రీ.. అంటూ ఓట్ల కోసం జనాన్ని ఆకట్టు కుంటున్నారు. జీతాలు కూడా చెల్లించలేని పరిస్థి తికి తెలుగు రాష్ట్రాలను తెచ్చారు. అప్పులు అనే వి ఫ్రీగా రావనే వాస్తవాన్ని పాలకులు గుర్తిం చాలని చురకలు అంటించారు. ప్రభుత్వ ఆస్తుల ను తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకొస్తున్నారు. పరిధికి మించి అప్పులు చేస్తే.. అప్పులు కూడా పుట్టని స్థితికి వస్తారని**మిగతా** 2లో...

# హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

- సిఎం సుఖ్వీందర్ సమక్షంలో ఎంవోయూ
- నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి


2లో

# ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు

●ప్రధాని మోడీకి రాహుల్ లేఖ



**మార్చి 29 ప్రజావినికిడి, :** ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతిపై లోక సభా ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ లీడర్ రాహుల్‌గాంధీ ప్రధాని మోదీకి లేఖ రాశారు. కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల తీరం వెంబడి ఆఫ్‌షోర్ మైనిం గ్‌కు అనుమతి ఇవ్వాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణ యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు**మిగతాది** 2లో...

# తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉగాది శుభాకాంక్షలు



**హైదరాబాద్,మార్చి29(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా ప్రజలందరికీ మేలు జరుగాలని కేసీఆర్ ఆకాంక్షించారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం **మిగతాది** 2లో...

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

☛దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ
☛సన్నబియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం
☛నేడు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం
☛పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**/సూర్యాపేటమార్చి29(జర్నలిస్ట్ వార్త)::** సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల **మిగతాది** 2లో...



# బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ రివర్స్‌గేర్

**హైదరాబాద్,మార్చి 29:** బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లుపై తెలంగాణ బీజేపీ రివర్స్ గేర్ వేసింది. అయితే ఈ బిల్లు ఇప్పటికే శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు అమల్లో ఉన్న 29 శాతం రిజర్వేషన్లను 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు **మిగతాది** 2లో...






అనుక్షణం ప్రజల పక్షం
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
RNI NO: TELTEL/2023/87607

## హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమీక్షలో ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు వెసలుబాటు

### - 31న పనిచేయనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

**హైదరాబాద్,మార్చి29(జర్నలిస్ట్ వార్త)::** తెలంగాణలో మార్చి 31న రంజాన్ సెలవుగా ప్రకటించినప్పటికీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఎల్ఆర్ఎస్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించింది. మార్చి 31లోగా ఫీజు చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుందని వెల్లడించింది.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం ఎల్ఆర్ఎస్ అమల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించింది. ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25శాతం రాయితీ ఇవ్వనుంది. ఈ నెల30, 31 ఉగాది, రంజాన్ సెలవు దినాలు కావడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేసేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపునకు 31న కూడా అవకాశం కల్పించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు రావడంతో ప్రభుత్వం స్పందించింది. 31న బ్యాంకులు కూడా పనిచేయనున్న నేపథ్యంలో ఆ రోజు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని ప్రభుత్వం వెల్లడించింది. ఎల్ఆర్ఎస్ కోసం 25,67,107 మంది దరఖాస్తు చేసుకోగా.. మార్చి 28 వరకు 3,25,538 మంది ఫీజు చెల్లించినట్లు పురపాలక పేర్కొంది. ఈ క్రమంలోనే తాజాగా మరో 20,00,493 మందికి ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించాలని పురపాలక శాఖ లేఖలు రాసింది. దీంతో 31న రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని ప్రభుత్వం పేర్కొంది.

## ముమ్మరంగా కొనసాగుతున్న ఎస్ఎల్‌బీసీలో గాలింపు చర్యలు



**హైదరాబాద్,మార్చి29(జర్నలిస్ట్ వార్త)::**ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు రెస్క్యూ బృందాలు నిర్విరామంగా కృషిచేస్తున్నాయి. ప్రమాదం జరిగి 36 రోజులు గడుస్తున్నా.. ఇప్పటికీ ఇద్దరు ఇంజనీర్ల మృతదేహాలు మాత్రమే లభించాయి. మిగిలిన ఆరుగురి కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. రోజు మాదిరిగానే శనివారం ఉదయం సైతం ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్ క్యాడవార్ డాగ్స్ వంటి రిస్క్యూ టీంలు సహాయ చర్యలు చేపట్టేందుకు సొరంగంలోకి వెళ్లాయి. ఇంత శ్రమిస్తున్న శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదన్న ఆవేదనతో అధికారులు, రెస్క్యూ బృందాలు, కార్మికులు ఉన్నారు. సొరంగంలోకి ఉబికి వస్తున్న నీటి ఊటను నిలువరిస్తే తప్ప సహాయక చర్యలు ముందుకు సాగవనేది రెస్క్యూ బృందాలు చర్చించుకుంటున్నట్టు తెలుస్తుంది. ప్రత్యేక అధికారి శివశంకర్ ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ సలహాలు సూచనలు చేస్తూ అత్యాధునిక పరికరాలతో సహాయక చర్యలు చేపడుతున్నప్పటికీ టన్నెల్లో చిక్కుకున్న కార్మికులను బయటకు తేలేకపోతున్నారు. జీఎస్ఐ అధికారుల సూచనలకు అనుగుణంగా ప్రమాద ప్రదేశం నుంచి 30 మీటర్ల వరకు బారికేడింగ్ చేశారు. టెలిటెల్, బాక్స్ క్రీప్ స్ట్రక్చర్ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నా మృతదేహాలు బయటకు తీయలేకపోతున్నామనే నిరాశ రెస్క్యూ బృందాలో నెలకొంటుంది. ప్రమాద ప్రదేశం సమీపంలో మట్టి కింద ఉన్న లోకో ట్రైన్ క్యాబిన్లను తొలగించి లోకో ఇంజిన్‌ను బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. శనివారం ఆ పనులు పూర్తయే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్‌కుమార్‌ను విచారించిన అధికారులు

**హైదరాబాద్,మార్చి29(జర్నలిస్ట్ వార్త):**ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఐన్యూస్ ఎండీ శ్రవణ్‌కుమార్ మొన్నటి వరకు విదేశాల్లో ఉండి విచారణకు హాజరు కాలేదు. ఆయన ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవగా కోర్టు మంజూరు చేసింది. ఈక్రమంలో దేశానికి వచ్చిన ఆయనను పోలీసులు విచారించారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు. 2 గంటలుగా శ్రవణ్ రావును విచారించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతో శ్రవణ్ రావుకు ఉన్న సంబంధాలపై ఆరా తీసింది. ఎన్నికల సమయంలో కొందరు కీలక రాజకీయ నేతల ఫోన్లు ట్యాప్ చేయాలనే ఆదేశాలు ఎవరి ద్వారా వచ్చేవి అని శ్రవణ్‌ను పోలీసులు ప్రశ్నించినట్టుగా తెలిసింది. దుబ్బాక, మునుగోడు ఉప ఎన్నికల్లో భారీ మొత్తంలో నగదు స్వాధీనం వెనుక అప్పటి టాస్క్‌ఫోర్స్‌ను మీరు అప్రమత్తం చేశారా.. విదేశాల నుంచి ఫోన్ ట్యాపింగ్ చేసేందుకు సాంకేతిక పరికరాలు కొనుగోలు చేశారా.. ఆ ఆదేశాలు మీకు ఇచ్చింది.

## ఉచిత పథకాలతో రాష్ట్రాలు దివాలా...

(మొదటి పేజీ తరువాయి)

గుర్తుంచుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి అప్పులు చేసే విధానం రావాలి. ఏపీ, తెల ంగాణ నేతలు పరిస్థితులు గమనించాలి. ప్రజ లకు ఉపయోగపడే ప్రాజెక్టులపై పాలకులు దృష్టి పెట్టాలి. భావితరాల గురించి ఆలోచిం చాలి. విద్య, వైద్యం తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూ డదు. మన భవిష్యత్తుకు మనమే ఓటు వేస్తున్నామనే విషయాన్ని ప్రజలు గమనించాలని వెంకయ్యనాయుడు అన్నారు.ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రాముఖ్యత, సవాళ్ళు, ప్రభావం పై విజయవాడలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ న్యాయమూర్తి బి.శివశంకరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతు.. ఒక రాష్ట్రం అడ్డు అదుపు లేకుండా అప్పు తెస్తే తరువాత ప్రభుత్వాలు ఏమైపోవాలి.. అధికారంలోకి రాకముందు, వాగ్దానాల సమయంలో తెలీదు.. అధికారంలోకి వచ్చాక మొదటి తారీఖు జీతాలు ఇవ్వడానికి కుదరదు.. ప్రాజెక్టులు కట్టడానికి డబ్బులు ఉండాలి.. చదువు, వైద్యం మాత్రమే ఉచితం కావాలి.. అనవసరపు ఉచితాలు ఇస్తూ పోతే విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వలేం చేపను పట్టుకోవడ నేర్పించు.. తెచ్చి నోట్లో పెట్టొద్దని వెంకయ్య నాయుడు సూచించారు. రాజకీయాలు విరమించి ప్రజాజీవనంలో మాత్రమే పాల్గొంటున్నా.. రాజ్యాంగంలో ఉన్నత పదవి నుంచి వచ్చాక రాజకీయాలు మాట్లాడకూడదు.. పదవీ విరమణ చేసాను కానీ పెదవి విరమణ చేయలేదని స్పష్టం చేశారు. రాజకీయంగా కనిపించని రాజకీయ అంశాలు మాట్లాడతాను.. ఒకే దేశం ఒకే ఎన్నిక అంశంపై అర్ధవంతమైన చర్చ జరగాలి.. వ్యతిరేకించే వారు వ్యతిరేకించినా.. ప్రజలు అంటే దేశం ఒక నిర్ణయానికి రావాలి.. పార్లమెంటు ఉభయసభలకు, అసెంబ్లీల సభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అన్నారు. 1952 మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి.. ఆ తరువాత 1967 వరకూ ఒకేసారి దేశవ్యాప్తంగా ఎన్నికలు జరిగాయి.. అప్పుడు ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు కాదంటున్నారో వారే చెప్పాలని అన్నారు. ఏకకాలం ఎన్నికలు కొత్త ఏమీ కాదు.. ఈ ఎన్నికలు ఒకేసారి జరిగితే కేంద్రానికి లాభం ఉంటుందనే దానిలో పస ఎంతుందో వాళ్ళే చెప్పాలి.. స్థానిక పరిపాలన, జాతీయ పరిపాలన ఎవరు చేయగలరో అందరూ గమనిస్తున్నారు.. జమిలీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రాంతీయ పార్టీలకు ఉపయోగం లేదనే వాదనలో పస లేదని కూడా అన్నారు.. ఒకేసారి ఎన్నికలు జరిగినపుడు అత్యధిక ఓటు శాతం నమోదైంది.. ఇందిరాగాంధీ తనకు నచ్చని రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడంతో ఎన్నికల సమయాలలో మార్పులొచ్చాయని గుర్తు చేశారు. 1982 లో ఎన్టీఅర్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు.. రామారావు లాంటి గట్టి నాయకుడు ఉండటంతో 1982లో టిడిపి గెలిచిందన్నారు. మాజీ న్యాయమూర్తి శివశంకరరావు మాట్లాడుతూ.. ఐదేళ్ళకు ఒకసారి ఎన్నికలు వస్తే పెద్ద ఇబ్బంది లేదు.. పదే పదే మధ్యలో ఎన్నికలు వస్తే.. ఎన్నికల కోడ్ ద్వారా చాలా పనులు ఆగిపోతాయి.. చాలామంది సెక్యులర్ భావాలంటూ సమాంతర ఎన్నికలు వద్దంటారు.. ఏనుగు వెళుతుంటే కుక్కలు మొరగడం సహజమే.. సమాంతర ఎన్నికల వలన ఆర్థికంగా ఇబ్బందులు ఉండవు.. అడపాదడపా ఎన్నికలు జరిగితే ఎన్నికల కోడ్ పేరిట ఇబ్బందులు వస్తాయి.. సమాంతర ఎన్నికలను అందరూ స్వాగతించాలని అన్నారు.

# హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

- సిఎం సుఖ్విందర్ సమక్షంలో ఎంవోయూ
- నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి



**హైదరాబాద్,మార్చి29(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్దమయ్యింది. ఈ మేరకు హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రబుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ- 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేలైనది, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. శనివారం ఆయన హిమాచల్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖుతో సమావేశమైన భట్టి.. విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు.థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు జల విద్యుత్ వ్యయం తక్కువగా ఉంటుందని భట్టి అన్నారు. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉండగా.. హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇక్కడ విద్యుత్ సరఫరా అధికంగా ఉండడమే ఒప్పందానికి కారణమన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్‌కో నామినేషన్ విధానంలో చేపడుతుందని భట్టి తెలిపారు. తెలంగాణలో నిరంతర విద్యుత్‌కు అంతరాయం లేకుండా అసవరమైన మేరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రజలపై భారం పడకుండా కూడా జాగ్రత్తలు తీసుకున్నామని డిప్యూటి

## తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉగాది శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు ఉగాది గొప్ప పర్వదిమనన్నారు. సమృద్ధిగా పంటలు పండేలా ప్రజలను దీవించాలని ప్రకృతి మాతను కేసీఆర్ ప్రార్థించారు. రైతులు తమ వ్యవసాయ పనులను ఉగాది నుంచి కొత్తగా ప్రారంభిస్తారని.. వ్యవసాయ నామ సంవత్సరంగా ఉగాది నిలుస్తుందని చెప్పారు.ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పండగ అన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో.. ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. చెట్లు పచ్చగా చిగురిస్తూ.. ప్రకృతి మాత నూతనోత్సాహాన్ని సంతరించుకుంటుందని.. అదే నూతనోత్సాహం ప్రజల జీవితాల్లో నిండాలన్నారు. రైతన్నల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రరభుత్వాలు కార్యాచరణ చేపట్టాలన్నారు. ఉగాది పచ్చడిలాగే జీవితంలో షడ్రుచులను ఆస్వాదించాలన్నారు. సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని బీఆర్ఎస్ అధినేత ఆకాంక్షించారు.

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని కూడా తెలిపారు.అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేకపోయినా రేషన్ తీసుకోవచ్చన్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు. రేషన్‌కార్డుపై ప్రధాని ఫొటో గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకో లేదని అన్నారు. కొత్తగా జారీచేసే వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య కోటికి, లబ్ధిదారులు 3.10 కోట్ల మంది అవుతారని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. సన్న బియ్యాన్ని రాష్ట్ర అవసరాలకే వాడతాం. ఎఫ్‌సీఐకి ఇవ్వం. దొడ్డు బియ్యం మాత్రమే ఇస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ రివర్స్‌గేర్

(మొదటి పేజీ తరువాయి)

బీసీలకు 42శాంత రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టినపుడు బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించదని కొన్ని పార్టీలు ప్రచారం చేస్తున్నాయని.. అది తప్పుడు ప్రచారమని అసెంబ్లీలో బీసీ రిజర్వషన్ల బిల్లుపై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన తెలంగాణ బీజేపీ నేతలు ఇప్పుడు మాట మారుస్తున్నారు. రాష్ట్ర బీజేపీ వైఖరి మార్చుకోవడం వెనక అమిత్ షా ఎఫెక్ట్ ఉందని ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. ఆ సమావేశంలో బీజేపీ కేంద్ర పార్టీ విధానానికి వ్యతిరేకంగా బీసీ బిల్లుకు ఎలా మద్దతు ప్రకటించారని అమిత్ షా ప్రశ్నించారని సమాచారం..తెలంగాణ బీజేపీ నేతలపై షా ఎఫెక్ట్ పడటంతో ముస్లింలను బీసీల్లో కలిపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లు రూపొందించడం తప్పని తెలంగాణ బీజేపీ నేతలు అభ్యంతరం తెలుపుతున్నారు. మొత్తానికి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో సంపూర్ణ మద్దతు తెలిపిన తెలంగాణ బీజేపీ అమిత్ షా ఎఫెక్ట్‌తో ఇప్పుడు ఇరకాటంలో పడినట్లు కనిపిస్తోంది.

## ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు

(మొదటి పేజీ తరువాయి)

– లేఖలో పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయంతో లక్షలాది మంది మత్స్యకారుల జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని రాహుల్ అన్నారు. పర్యావరణ ప్రభావాన్ని అంచనా వేయకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌కు టెండర్లు వేసిన తీరుపై తీర ప్రాంతాల్లోని మత్స్యకారులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం మత్స్యకారుల ఉపాధిని దెబ్బకొట్టడమే అన్నారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందున్నారు. పగడపు దిబ్బలకు తీవ్రనష్టం, చేపల నిల్వ కూడా తగ్గుదల వంటి ప్రతికూల ప్రభావాలు ఎదుర్కోవాల్సిఉంటు-ందని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు రాహుల్. ఈ క్రమంలో 13 ఆఫ్ షోర్ బ్లాకులకు లైసెన్స్ మంజూరుకు గనుల శాఖ టెండర్లు పిలవడం ఏకపక్ష చర్య అని రాహుల్ అన్నారు. దీనిపై మత్స్యకారులనుంచి ఆందోళనలు, నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. 13 బ్లాక్‌లలో కొల్లాం తీరంలో మైనింగ్ నిర్మాణ ఇసుక కోసం మూడు బ్లాక్‌లు చేపల పెంపకం, ఆవాసాలు ఉన్నాయి. గ్రేట్ నికోబార్ దీవుల తీరంలో పాలీమెటాలిక్ నోడ్యూల్స్ కోసం మూడు బ్లాక్‌లు సముద్ర జీవవైవిధ్య హాట్‌స్పాట్ లుగా ఉన్నాయి. ఆ ప్రాంత ప్రజలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండానే తీరప్రాంత సమాజంపై దీర్ఘకాలిక సామాజిక ,ఆర్థిక ప్రభావాన్ని అంచనా వేయకుండానే -టె-ండర్లు పిలిచారు. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు లోక్ సభా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.

## బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. గ్రామాల వారీగా కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అన్నారు. ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ తమ పోరాటం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారని అన్నారు. కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని చెప్పారు. బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవిని ఇచ్చామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని ఉద్ఘాటించారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవి ఎప్పుడూ బీసీలకు దక్కలేదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. మొట్టమొదటి సారిగా రవీందర్ యాదవ్‌ను కేసీఆర్ వీసీగా నియమించారని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. అడ్వొకేట్ జనరల్‌గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్‌ను నియమించిన ఘనత కేసీఆర్‌దని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చిందని.. దాంతో తెలంగాణలో రిజర్వేషన్లు 54 శాతం అమలవుతున్నాయని అన్నారు.

## అర్ధరాత్రి వరకు మెట్రో సర్వీసులు

**హైదరాబాద్,మార్చి29(జర్నలిస్ట్ వార్త):** మెట్రో రైలు ప్రయాణ వేళలు మారాయి. రాత్రి11.45గంటల వరకు రైళ్లు నడపాలని నిర్ణియంచారు. ఈ మేరకు ప్రయాణికులకు మెట్రో ఎండీ ఎన్‌విఎస్ రెడ్డి శుభవార్త అందించారు. ఇప్పటివరకూ మెట్రో నడిచే సమయాన్ని పొడిగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రస్తుతం ఆఖరి రైలు రాత్రి 11 గంటల వరకే అందుబాటులో ఉంటుందనే విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సమయాన్ని రాత్రి 11.45 గంటల వరకూ పొడిగిస్తున్నట్లు- ఎన్‌విఎస్ రెడ్డి ప్రకటించారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ సేవలు అందుబాటులో ఉండనున్నట్లు వెల్లడించారు. అయితే ప్రతి సోమవారం నుంచి శుక్రవారం వరకే ఈ సమయ వేళలు అమలులో ఉండనున్నాయి. అంతేకాక ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న సూపర్ సేవర్ హాలిడే ఆఫర్ మార్చి 31తో ముగియనుంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు 20 ట్రిప్పుల డబ్బులతో 30 ట్రిప్పులు వెళ్లే ఆఫర్‌ను మరో ఏడాది పొడిగించారు.

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..
ఆదివారం 30 మార్చి 2025

# అనుమతులు లేనిదే నిర్మాణం ఎలా?

**- సహకరించిన అధికారులు ఎవరు? - నిర్మాణ పనులు అడ్డుకున్న కార్యదర్శి**






**హనుమకొండ/మార్చి29(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పంతిని గ్రామానికి చెందిన ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను శనివారం గ్రామపంచాయతీ కార్యదర్శి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణ పనులు చేపట్టారని అన్నారు. అనుమతులు లేని కట్టడాలను నిలిపివేయాలని కోర్టు, డిపిఓ నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. ఆ కారణంగానే నిర్మాణ పనులను నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం లెవెల్ 1, లెవెల్ 2 లో మాత్రమే నిర్మాణ కర్తలు ఉన్నారని అన్నారు. లెవెల్ 3 అనుమతులు వచ్చిన తర్వాతే పనులు ప్రారంభించాలన్నారు. ఇలాంటి నిబంధనలతో పని లేకుండా నిర్మాణ నిర్వాహకులు నిర్మాణ పనులు పూర్తి స్థాయికి తీసుకువచ్చారు. అందువల్ల ఉన్నతాధికరణ ఆదేశానుసారం ఐనవోలు పోలీసుల సహకారంతో సంఘటన స్థలానికి చేరుకుని పనులను నిలిపివేయడం జరిగిందన్నారు.

### అనుమతులు లేనిదే నిర్మాణం సాధ్యమవుతుందా?

పంతిని గ్రామంలో ఓ ప్రైవేట్ వ్యక్తి ఆయన వ్యక్తిగత స్థలంలో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టారు. సొసైటీలో ప్రభుత్వము, ప్రభుత్వం నిబంధనలు అనే సిస్టం ఉంటుంది. అలాంటప్పుడు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి నిర్మాణ పనులు చేపట్టడం సాధ్యమవుతుందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అనుమతులు లేనప్పుడు పునాది స్థాయి నుంచి స్లాబ్ లెవల్ స్థాయి వరకు నిర్మాణ పనులు ఎలా సాగాయి? ఉన్నతాధికారులతో పాటు స్థానికంగా విధులు నిర్వర్తిస్తున్న అధికారుల వరకు ఒక్కరికైనా ఈ సమాచారం తెలియలేదా? తెలిసిన సంఘటన స్థలానికి వెళ్లి నిర్మాణ పనులు ఆపేందుకు సమయం సరిపోలేనంత విధులు నిర్వర్తిస్తున్నారా? ఎందువల్ల నిర్మాణం ఆపలేకపోయారు? అన్న అనేక అనుమానాలు దారితీస్తున్నాయి.

### అతనికి అన్ని పర్మిషన్లు ఉన్నాయి

గత మూడు రోజుల క్రితం పంతిని గ్రామంలో చేపట్టిన నిర్మాణ పనుల విషయం చర్చగా మారిందని హనుమకొండ కుడా చైర్మన్ రామ్ రెడ్డిని వివరణ కోరగాఫంక్షన్ హాల్ నిర్మాణానికి అన్ని రకాల పర్మిషన్లు ఉన్నాయని తెలిపారు. అలా పర్మిషన్లు ఉన్నప్పుడు ప్రస్తుతం గ్రామ కార్యదర్శి ఇలా అడ్డుకుంటుంది? అన్న విషయం ప్రశ్నార్థకమైంది.

### కుడా నుంచి వచ్చిన కాపీని ఫార్వర్డ్ చేసాము

హనుమకొండ జిల్లా డిపిఓ అధికారిని నిర్మాణ పనుల నిలిపివేతపై వివరణ కోరగా పంతిని గ్రామంలో జరుగుతున్న నిర్మాణ పనులకు వివరణ కావాలంటే గ్రామ కార్యదర్శి, ఎంపీఓ అధికారులు ఉంటారు వారి దగ్గర పూర్తి సమాచారం ఉంటుందని అన్నారు. కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చి సమాచారం తెలుసుకోవాల్సిన అవసరమేమి లేదన్నారు. నిర్మాణ పనులు నిలిపివేయాలని కుడా నుంచి తమకు అందిన ఆర్డర్ కాపీని యధావిధిగా గ్రామస్థాయి అధికారులకు ఫార్వర్డ్ చేసినట్లు వారు వివరించారు.

### మరి కారకులెవరు?

గత కొంతకాలంగా ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు అనుమతులు లేకుండా కొనసాగుతున్నాయని ప్రచారం జరుగుతూనే ఉంది. ఇట్టి విషయమై నిర్మాణ కర్తను వివరణ కోరగా ఆయన వద్ద పూర్తిగా అనుమతులు ఉన్నాయని చెప్తున్నారు. ఒకవేళ అనుమతులు లేకుండా నిర్మాణ పనులు చేపడితే పంచాయతీరాజ్, కుడా శాఖలు ఊరికే ఊరుకుంటాయా? నిర్మాణ పనులు కూల్చివేస్తారు కదా అంటున్నారు. అధికారులు మాత్రం అనుమతులు లేవని ఆర్డర్ కాపీ ఫార్వర్డ్ చేసి పనులను నిలిపివేయాలని స్థానిక అధికారులను ఆదేశిస్తున్నారు. నిర్మాణ పనులు అనుమతులు లేకుండా నిర్వహించడానికి నిర్మాణ కర్తకు సహకరించిన కారకులెవరు? అన్న విషయమై ప్రచారం జరుగుతోంది.



HON'BLE SRI JUSTICE K. LAKSHMAN

WRIT PETITION No.6657 of 2025

ORDER:

Heard learned counsel for the petitioner, learned Government Pleader for Municipal Administration and UD Department appearing for respondent No.1, Sri Mirza Saiffulla Baig, learned Standing Counsel appearing for respondent Nos.2 and 3, learned Assistant Government Pleader for Panchayat Raj, appearing for respondent No.4 and Sri K.Pradeep Reddy, learned Standing Counsel appearing for respondent No.5. Perused the record.

2. Petitioners are residents of Panthini Village, Inavole Mandal, Hanmakonda District. Respondent No.6 is constructing a function hall without obtaining permission from either respondent No.2 or respondent No.5 and the same is unauthorized construction. In proof the same, petitioner filed the photographs. Therefore, the petitioner has submitted a representation dated 18.01.2024 to respondent No.2 with a request to take action against respondent No.6.



# జగన్నాథపల్లి లో ఘనంగా ఇఫ్తార్ విందు



రాయపర్తి/మార్చి 29(జర్నలిస్ట్ వార్త):మండలంలోని జగన్నాథ పల్లి గ్రామంలో రంజాన్ పండుగ ఉపవాస దిక్షలు సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ పరు పాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి పాల్గొని ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ ఇంచార్జి పరుపాటి రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనంతుల కృష్ణ రెడ్డి, మస్జీద్ సదర్ యకూబ్,పెరటి యాదవ రెడ్డి,గబ్బేట యాకయ్య, చందు రామ్, కోలా సంపత్, ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, జలగం రవి, ఎండీ యూసఫ్, ఐత రవి, డికొండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**



రాయపర్తి/మార్చి29(జర్నలిస్ట్ వార్త): గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వా లక్ష్యం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కేశవాపురం ,కొండూరు, గన్నారం,పేరికెడ్, ఏకే తండా గ్రామాలలో పాలకుర్తి ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి పనులకు నియోజకవర్గ ఇన్చార్జ్ హను మండ్ల ఝాన్సీ రెడ్డి తో కలసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు.ఎన్నికల హామీల్లో కొండూరు గ్రామస్తులకు ఇచ్చిన హామీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.పల్లెలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, చారిత్రాత్మకంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.అనంతరం మహబూబ్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, అధికారులు పి ఆర్ డి ఈ బాబురావు,ఏఈ శ్రీ ప్రియ,తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత అధికారి చెప్పినా ఉత్తదేనా?

- దేవాలయ ఆదాయంతో ఎవరికి ఏం ప్రయోజనం?
- ఖర్చుల వివరాలు ఇవ్వడానికి అభ్యంతరం ఏమిటి?
- ఖర్చుల వివరాలు అడిగితే జీఓ ఉందనడం ఏంటి?
- ఆదాయం వివరాలు మాత్రం ఎందుకు ఇవ్వాలి?
- వివరాలు బోర్డుపై ప్రవేశపెట్టమని చెప్పిన ఆర్ జె సి
- ఆయన ఆదేశాలను తిరస్కరిస్తున్న ఐనవోలు ఈఓ
- ఆదేశాలు పాటించకపోగా విమర్శలు చేస్తున్నారు



**హనుమకొండ/మార్చి29(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం మల్లికార్జున స్వామి ఆలయంలో నిధుల దుర్వినియోగం జరుగుతుందని అనుమానాలు ప్రచారం అయ్యారు. ప్రతి సంవత్సరం జనవరి మాసం 13, 14 ,15 తేదీలలో 3 రోజులపాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహిస్తారు. తిరిగి మరల అదే రీతిన జాతర కొనసాగుతూ ఉగాది వరకు బత్తుల సౌకర్యార్థం అనేక రకాల కార్యక్రమాలను ఆలయంలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులు వివిధ రాష్ట్రాల నుంచి అనేకమంది హాజరై స్వామివారిని దర్శించుకుని, కానుకలు సమర్పిస్తారు. అలాంటి విశేషమైన జాతరకు సంబంధిత ముందస్తు చర్యల్లో భాగంగా జాతర ఏర్పాట్లు ప్రారంభిస్తారు. సాధారణంగా ప్రతి ఏట నిర్వహించే పనులు శానిటేషన్, నీటి వసతి ఏర్పాటు, ఆలయంతో పాటు ఇతర నిర్మాణాలకు రంగులు వేయడం, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసే అనేక అంశాలలో ఖర్చుల వివరాలు ఏ రోజు వివరించిన సందర్భాలు లేవు. అదే హుండీ ఆదాయానికి సంబంధించిన లెక్కింపు వివరాలు మాత్రం క్రమం తప్పకుండా ప్రతి 3 నెలలకు ఒకసారి అన్ని పత్రికల్లో ప్రజలకు అర్థమయ్యేలా క్షుణ్ణంగా వివరాలు పంపిస్తారు ఎందుకు? ఖర్చుల వివరాలు తెలియజేయకుండా కేవలం ప్రతి సంవత్సరం ఆదాయం వివరాలు మాత్రమే తెలియజేస్తారు. మల్లన్న ఆదాయం ప్రకటించడం వల్ల ప్రజలకు ప్రయోజనం ఏమిటి? కేవలం అంత ఆదాయం వచ్చింది, ఇంత ఆదాయం అంటూ ఎవరికి వారు గొప్పలు ప్రచారం చేసుకోవడం తప్ప ఎవరికి ప్రయోజనం ఉంటుంది? మల్లన్న దేవాలయంలో వ్యవహారాలు ప్రజలకు తెలియాలని పంపించినట్లయితే ఆదాయంతో పాటు ఖర్చుల వివరాలు ఏ ఏ సందర్భాల్లో వెచ్చించారో తెలియజేస్తే నిర్వాహకులపై, దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారులపై ఎలాంటి అనుమానాలు ప్రచారంలోకి వచ్చే అవకాశం ఉండదు కదా? ఇలా పూర్తి సమాచారం ఇవ్వలేనప్పుడు ఆదాయం వివరాలు మాత్రం పంపించి ఏమి ప్రయోజనమో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

### ఉన్నత అధికారి ఆదేశించిన పట్టింపు చెయ్యరా?

హనుమకొండ జిల్లాకు చెందిన ఐనవోలు మల్లికార్జున స్వామి దేవాలయం ఆర్ జే సి పర్యవేక్షణలో ఉంటుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఈఓ అద్దంకి నాగేశ్వర్ రావు గత 7 సంవత్సరాలుగా అదే ఆలయానికి ఇన్చార్జి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు నిర్వహించిన జాతరకు సంబంధించి కేవలం ఆదాయం వివరాలు మాత్రమే ప్రకటించారు తప్ప, ఖర్చుల వివరాలు వివరించిన సందర్భాలు లేవు. దేవాలయ ఆవరణంలో కొబ్బరికాయ టెండర్ తో పాటు మొత్తం కలిపి ఓ నాలుగు టెండర్ల ఆదాయాన్ని వివరిస్తారు. అదే తరహాలో దేవాలయ సమీపంలో వెలువడిన వ్యాపారాలు ఎన్ని? వాటిపై దేవాలయానికి వచ్చే ఆదాయం ఎంత? ఏ లెక్క ప్రకారం ఆదాయాన్ని నిర్ధారణ చేశారు? సౌకర్యాలు ఏర్పాటులో భాగంగా వేస్తున్న టెండర్లు ఎన్ని? ఏ ప్రాంతానికి చెందినవారు అక్కడ పనిచేస్తున్నారు? పనిచేస్తున్న వారికి ఆ పనికి తగినట్లుగా ఎంత ఖర్చులు వెచ్చిస్తున్నారు? ఖర్చులు వివరాలు ఇవ్వడంలేదని ఆర్ జె సి అధికారికి వివరించగా చరవాని ద్వారా వారు వివరాలను బోర్డుపై ప్రవేశపెట్టమని ఆదేశించారు. అయినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. ఈఓ అద్దంకి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ఎవరైతే ఫోన్ ద్వారా ఖర్చుల వివరాలు బోర్డుపై ప్రవేశ పెట్టమని చెప్పారో అదే అధికారి హైదరాబాదులోని ఓ వినాయక దేవాలయానికి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అప్పుడు ఆయన ఆ దేవాలయానికి సంబంధించిన ఖర్చుల వివరాలు బోర్డుపై ప్రవేశపెట్టారా? అంటూ ప్రశ్నిస్తున్నారు? ఆయన పని చేస్తున్న దేవాలయంలో ఖర్చుల వివరాలు ప్రవేశపెట్టినప్పుడు ఇక్కడ ఖర్చులు ఎలా ప్రవేశపెడతామని అంటున్నారు. హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఉన్నత అధికారి ఆర్ జె సి ఆదేశించిన ప్రయోజనం లేకపోయింది.

### ఖర్చుల వివరాలకు జీఓకు సంబంధమేంటి?

మల్లన్న దేవాలయం ఆదాయం వివరాలు ప్రకటించినప్పుడు ఖర్చుల వివరాలను ప్రవేశపెట్టాలని ప్రజల ఆరోపణల ప్రకారం నిర్వాహకులను ప్రశ్నిస్తే, సంబంధంలేని జవాబు ఇస్తున్నారు. ఆలయ ఈఓతోపాటు ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆలయాలకు సంబంధించిన బడ్జెట్ వివరాలు, రహస్యాలు బయటకు ప్రకటించరాదని 30/87 జీవో చెబుతుందన్నారు. ఖర్చుల వివరాలు అడిగితే రహస్యాలు చెప్పడం వీలుకాదు అంటున్నారు. ఖర్చులు అంటే రహస్యాలు అవుతాయా? బహిర్గతంగా దేవాలయానికి సంబంధించిన జాతర ఏర్పాట్లు నిర్వహిస్తున్నప్పుడు ప్రజలంతా చూస్తూనే ఉంటారు. చేపట్టిన ఏర్పాట్లలో పెట్టిన ఖర్చులు ఎంత? షాపుల యాజమాన్యాల వద్ద ఎంత అద్దె తీసుకుంటున్నారు? ఈ లెక్క ప్రకారం తీసుకుంటున్నారని ప్రశ్నించిన సందర్భానికి రహస్యాలు చెప్పడం వీలు కాదనడం దేనికి సంకేతమో? ఇక దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులకే తెలియాలి.



అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# జక్కంపూడి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**- కష్టాల్లో సుఖాల్లో తోడున్న మిత్రుడు జక్కంపూడి కృష్ణమూర్తి -వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద కుమార్**











తల్లాడ/మార్చి29(జర్నలిస్ట్ వార్త):కష్టాల్లో సుఖాల్లో మాకంటూ తోడున్న మిత్రుడు జక్కంపూడి అని తాను ప్రజల మధ్య లేకపోవడం చాలా బాధాకరమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం జక్కంపూడి విగ్రహాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద కుమార్ ఆవిష్కరించారు. తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటగా చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహావిష్కరణ,బిల్లుపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీ"శే"జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహ ఆవిష్కరణ చేసి వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి , ప్రజల మధ్య లేకపోవడం చాలా బాధాకరమైన విషయం. వారి రాజకీయ ప్రస్థానం మొదటి నుంచి ప్రజా సేవకు అంకితం చేసి ప్రజల యొక్క కష్టసుఖాలు నెరవేర్చడంలో జక్కంపూడి కృష్ణమూర్తి ముందుండెవరణి తెలిపారు. తల్లాడ మండలంలో చాలా చురుకుగా ఉండేవారని వారి యొక్క సేవలను కొనియాడారు. అనంతరం తుమ్మల నాగేశ్వరావు జక్కంపూడి కిషోర్ రాము కుమారులకు ఎంతో అండ దండగ ఉంటానని ప్రత్యేకమైన హామీ ఇవ్వడం జరిగింది. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బిల్లుపాడు గ్రామ ప్రజలు జక్కంపూడి కృష్ణమూర్తి కి రెండు నిమిషాలు మౌనం పాటించి వారిని గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ మాజీ ఎమ్మెల్యే కోటేశ్వరావు ,నాయకులు, సిపిఎం పార్టీ నాయకులు సుదర్శన్, టిడిపి నాయకులు, వాసిరెడ్డి రామనాథం , కాప సుధాకర్, జక్కంపూడి చంద్రశేఖర, జక్కంపూడి కుమారులు జక్కంపూడి కిషోర్ జక్కంపూడి రాము, సామినేని రాము అప్పారావు, రామకృష్ణ, ,సత్యనారాయణ, నారాయణరావు, ఇంజన్ వెంకటయ్య, దీవె ల కృష్ణయ్య, రమణ, వేముల గోవిందు,
నర పోగు ప్రసాద్ బాబు, బిల్లు పాడు గ్రామ ప్రజలు జక్కంపూడి డివి కాలనీ యూత్ అభిమానులు అందరూ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.









# సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.**





రాయపర్తి/మార్చి29(జర్నలిస్ట్ వార్త):సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడల యశస్విని రెడ్డి అన్నారు.మండలం,పెరికేడు గ్రామంలో రెండు కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన విద్యుత్ ఉప కేంద్రాన్ని,మండలంలోని కేశాపురం,మహబూబ్ నగర్,పెరి కెడ్ గ్రామాలలో నూతంగా నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్ లను నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సి రెడ్డి తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు.ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడానికి నూతన ఉప కేంద్రాన్ని ప్రారంభిన్నట్లు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ,రైతులకు కరెంటు కోతలు లేకుండా చూస్తుందని, ప్రజలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తుందని తెలిపారు. గత పది సంవత్సరాలలో బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం అన్ని వ్యవస్థల్ని సర్వనాశనం చేసిందని, రాష్ట్రం ఇప్పుడు విధ్వంసం నుండి వికాసం వైపు నడుస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అని,గత ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం అని అన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని అన్నారు, తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని, అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,అధికారులు పి ఆర్ డి ఈ బాబు రావు,తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్ నాయక్,పిఆర్ ఎఈ శ్రీప్రియ,మండల వ్యవాయాధికారి వీరభద్రం, అనూష తదితరులు పాల్గొన్నారు

# కృష్ణకాంత్ కుటుంబానికి అండగా ఉంటా



రాయపర్తి/మార్చి 29(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయ ఆఫీస్ బాయ్ పిల్లి కృష్ణ కాంత్ ఇటీవల ప్రమాదవాసత్తు రిజర్వాయర్ కాలువలో పడి మరణించగా శనివారం కృష్ణ కాంత్ కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి దయాకర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ కాంత్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గట్ల మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపిటిసి ఐత రాంచందర్, మండల నాయకులు ఎలమంచి శ్రీనివాసరెడ్డి,ఏనగందుల యాదగిరి,ముద్ర బోయిన సుధాకర్, చందు రాము యాదవ్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





భూపాలపల్లి/మార్చి29(జర్నలిస్ట్ వార్త):కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 57,800 ప్రభుత్వ ఉద్యోగాలు పోస్టులు నియామకం చేసామని వారిలో దాదాపు 40 శాతం మంది వరకు మహిళలు ఉన్నారని తెలిపారు. త్వరలో 14,800 అంగన్వాడీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గత నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం అయినప్పటికీ ఈనెలాఖరు వరకు నిర్వహించుకునేలా అవకాశం కల్పించినట్లు తెలిపారు. డ్వాక్రా సభ్యులకు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి ప్రక్కనున్న స్థలములో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు చేయనున్నట్లు తెలిపారు. పారిశ్రామిక పార్కు, బ్రిక్స్, రైస్, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు ఏర్పాటులో మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తామని తెలిపారు. మహిళలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. రాణి రుద్రమ, సమ్మక్క సారలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ప్రజల మన్ననలు పొందుతున్నారని అభినందించారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నామని, నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలో రోల్ మోడల్ నిలుపనున్నట్లు తెలిపారు. తనను గెలిపించిన ప్రజలకు సేవకుడిగా పనిచేస్తున్నానని, నిజాయితీ పరులైన అధికారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని అన్నారు.ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు అభివృద్ధి ద్వారా కుటుంబం ఆర్థికాభివృద్ధి. జరుగుతుందని, తద్వారా తమ విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలను అందిస్తుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అమలవుతున్న 'అమ్మ పాలన' ద్వారా బాలల బలవృద్ధికి కృషి జరుగుతోందని అభినందించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, సృష్టికర్త అమ్మ అయితే, సృష్టించినదీ అమ్మే అని, మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. బాలికల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, కొన్ని చోట్ల అమ్మాయి తెలియగానే గర్భంలోనే చంపేస్తున్న పరిస్థితి ఉందని, ఇలాంటి సంఘటనలు చాలా బాధాకరమని, మార్పు కోసం బేటీ బచావో, బేటీ పడావో' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.
కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు అంగన్వాడీ సిబ్బంది కోలాటం, నృత్య ప్రదర్శనతో స్వాగతం పలికారు. అంగన్ వాడి సిబ్బందిప్రదర్శించిన కోలాటం, నృత్య ప్రదర్శన ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది.
అనంతరం జిల్లా అధికారులను, అంగన్వాడీ సిబ్బందిని మెమెంటో శాలువా ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా మహిళా శిశు, వయోవృద్ధుల, దివ్యాన్గుల సంక్షేమ అధికారి మల్లీశ్వరి, బీసీ, ఎస్సీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జిల్లా అధికారులు శైలజ, సునీత, కుసుమకుమారి, ఆర్డిఓ రవి, మహదేవపూర్ సిడిపిఓ రాధిక, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాయపర్తి/మార్చి29(జర్నలిస్ట్ వార్త):మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్ ప్రజా దర్బార్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ అశ్రఫ్,మాజీ వార్డ్ నెంబర్ జలగం లావణ్యరవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ అఖిల్, కాస్రబోయిన కుమార్,చందు పార్వతాలు, కాస్రబోయిన కుమార్ (బోద), జాంబూల ఐలయ్య, చెడుపాక శ్రీకాంత్, గారే అనిల్, గారే వెంకన్న, గారే రమేష్, గుగులోత్ చంద్రు, గుగులోత్ వెంకటేష్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపిటిసి ఐత రాంచందర్, ఎలా మంచి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి సంతోష్ గౌడ్, ముద్ర బోయిన సుధాకర్, చందు రాము యాదవ్, చందు మల్లయ్య, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, గారే నరేష్, గారే విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## ఇనగాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

### - వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

వరంగల్/మార్చి29(జర్నలిస్ట్ వార్త):ం
గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ జాన్ పాక లో తెలంగాణ ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిధిగా వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధికారికంగా పాల్గొన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని మస్జిద్ లో వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఇనగాల చారిటబుల్ ట్రస్టు ద్వారా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, మండల కేంద్రంలోని గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, సింగిల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మహిళా అధ్యక్షురాలు, బీసీసెల్, ఎస్సీసెల్, మైనార్టీ సెల్, కిసాన్ సెల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.





## కార్యకర్తలు సైనికుల్లా పనిచెయ్యాలి

### ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపిన ఏనుగు సత్యం బాబు



కల్లూరు/మార్చి29(జర్నలిస్ట్ వార్త): తెలుగువారి తొలి పండగ ఉగాదిని ప్రతి ఒక్కరూ అష్టైశ్వర్యాలతో వర్ధిల్లుతూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యం బాబు మండల ప్రజలకు సూచించారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమాని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకలపై ప్రజలోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. జరుగనున్న గ్రామ పంచాయతీ తదితర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులె గెలిచే విదంగా ప్రచారం చెయ్యాలని కార్యకర్తలకు సూచనలు అందించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుల్లా పనిచెయ్యాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రజలందరికి ఉగాదిన పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు,కె.వి.ఆర్,తోట సుబ్బారావు,రాచబోయిన శీను, పసుపులేటి శ్రీనివాసరావు, తాండూ రాములు,రామడుగు పురుషోత్తమ చారి, శ్రీరామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ సేవలను వినియోగించుకోవాలి

### - ఘనంగా పిఎసిఎస్ పర్వతగిరి వార్షిక మహాసభ



పర్వతగిరి/మార్చి29(జర్నలిస్ట్ వార్త): సొసైటీ సేవలను వినియోగించుకోవాలని కేసిటిసి ప్రిన్సిపల్ ఎల్ యాకోబ్ అన్నారు. శనివారం పర్వతగిరి సొసైటీ వార్షిక మహాజన సర్వసభ్య సభ సమావేశం సొసైటీ చైర్మెన్ యం. మనోజ్ గౌడ్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా యాకుబ్ మాట్లాడుతూ సొసైటీలో పలు రకాల రుణాలు డిపాజిట్ సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. రైతులు, వినియోగదారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలక వర్గ డైరెక్టర్లు బోట్ల మరియమ్మ, జూల్లపెల్లి గంగాధర్ రావు, దారావత్ యాక్య, వద్దె లక్ష్మయ్య, తాళ్లపెల్లి సంపత్, చిర్త లక్ష్మి బాయి, దొమ్మటి లక్ష్మి నారాయణ, సంఘ సభ్యులు ప్రజా ప్రతినిధులు, సీఈఓ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టు నాయకుడు సతీష్ ని పరామర్శించిన యూనియన్ నాయకులు

భూపాలపల్లి/మార్చి29(జర్నలిస్ట్ వార్త):
భూపాలపల్లి జిల్లా:టీ.ఎస్.జే.యూ మీడియా ఇన్చార్జి కార్కురి సతీష్ ఇటీవల ప్రమాదవశాత్తు కోతుల దాడిలో గాయపడ్డాడు.విషయం తెలుకున్న టీ.ఎస్.జే.యూ నాయకులు శనివారం సతీష్ ను పరామర్శించారు.ప్రమాదం జరిగిన తీరును ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో టీ.ఎస్.జే.యూ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్,ప్రధాన కార్యదర్శి దొమ్మాటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## సహకార సంఘాల సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలి

### - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి/మార్చి29(జర్నలిస్ట్ వార్త):**
గ్రామీణ ప్రజలందరికీ సహకార సంఘాలు అందుబాటులో ఉన్నాయని,వాటి యొక్క సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతెలిపారు. శనివారం గణపురం మండలం కేంద్రంలో అంతర్జాతీయ సహకార 2025 సంవత్సరమును పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై సహకార సంఘాల యొక్క ప్రాముఖ్యత,విశిష్టతను తెలుపుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాలను మరింత బలోపేతం చేయుటకు ప్రజలందరికీ మరిన్ని సేవలు అందించుటకు రకరకాల స్కీములు ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేశారు. గణపురం పిఎసిఎస్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవానికి హాజరై ప్రారంభించారు. కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ప్రజలకు 27 రకాల ఆన్లైన్ సేవలు అందుబాటులోకి రావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండలంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు హాజరయ్యారని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎంకెఎస్ఎస్ వై పథకం విశిష్టతను సదుపాయాలను మత్స్య పారిశ్రామిక సహకార సభ్యులకు తెలిపారు. కొంతమంది సభ్యులు ఈ పథకం ద్వారా సభ్యత్వం కూడా నమోదు చేసుకోవడం జరిగిందని అన్నారు. జిల్లా సహకార అధికారి మాలోతు వాలియా నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రణాళిక ప్రకారం డిసెంబర్ 2025 వరకు అన్ని రకాల సహకార సంఘాలు సంస్థలు ప్రతినెల ఒక కార్యక్రమం నిర్వహించబడుతుందని కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు సంఘాల సభ్యులు హాజరుకావాలని తెలిపారు డిసెంబర్ నెలలో కార్యక్రమంలో మంచి పనితీరు కనబరిచిన సంఘాలకు మరియు సిబ్బందికి అవార్డులు ప్రధానం చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ పాలకవర్గ సభ్యులు,తహసిల్దార్ సత్యనారాయణ ఎంపీడీవో ఏఈఓ,ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## టీడిపి కార్యాలయంలో ఘనంగా 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఖమ్మం/మార్చి29(జర్నలిస్ట్ వార్త):
ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటి సభ్యులు కేతినేని హరిష్ చంద్ర అధ్యక్షతన శనివారం టీడిపి పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డా వాసిరెడ్డి రామనాధం , హాజరై వారి చేతుల మీదుగా కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు, అనంతరం కార్యాలయం నుండి డీ జే పాటలతో ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ సర్కిల్ లోని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించి తిరిగి కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. డాక్టర్ రామనాథం మాట్లాడుతూ ఎన్టీఆర్ మార్చి 29న 1982లో టిడిపి పార్టీని స్థాపించి 9 నెలల్లోనే 294 అసెంబ్లీ సీట్లలో 202 గెలుచుకొని పార్టీని అనతి కాలంలోనే ప్రభుత్వాన్ని చేపట్టడం వారికే సాధ్యం అయిందని అన్నారు, రూ. 2కే కిలో బియ్యం, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు, పింఛన్లు వంటివి పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, మహిళలకు రాజకీయాల్లోనూ తండ్రీ ఆస్తిలో వాటా ఇచ్చి అనేక కొత్త పథకాలతో పలు సంస్కరణలు తీసుకొచ్చిందని, పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు 10 సార్లు ఎన్నికలు జరగగా అందులో 6 సార్లు అధికారం చేజిక్కించుకుందని గర్వంగా తెలిపారు, అనంతరం పార్టీ కోసం శ్రమించిన సినియర్ కార్యకర్తలకు సన్మాన కార్యక్రమం చేసి, కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో గుత్తా సీతయ్య, మంద వెంకటనారాయణ, చుండూరు రాజేశ్వరి, మల్లెంపాటి అప్పారావు, మేకల సత్యవతి, మీగడ రామారావు, మందపల్లి రజిని, చంద్ర రవికుమార్, నల్లమల రంజిత్, అబ్దుల్ మజీద్ పాలడుగు కృష్ణ ప్రసాద్, చింతనిప్పు నాగేశ్వరరావు, నాగండ్ల లక్ష్మణ్, తీగుళ్ల రమణ, మురళి, బాతరాజు కనకయ్య, గుండెపిన్ని నాగేశ్వరరావు, పెనుగొండ ఉపేందర్, తాడిశెట్టి స్వాతి, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేక చొరవతో

# దేవాదుల 3వ దశ పంపును ప్రారంభించుకున్నాం..

**-నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు నీరు**
**అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నా.**
**-ఏడాదిలో దేవాదులను పూర్తి చేసి**
**నియోజకవర్గ ప్రజలకు అంకితం ఇస్తా**
**-పసలేని, పనికిరాని విమర్శలు**
**పట్టించుకోవాల్సిన అవసరం లేదు**
**-మాజీ డిప్యూటీ సీఎం ,ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



ధర్మసాగర్/మార్చి29(జర్నలిస్ట్ వార్త):
కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేక చొరవతో దేవాదుల 3వ దశ పంపును ప్రారంభించడం జరిగిందని నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించాలనే సంకల్పంతో ఏడాదిలో దేవాదులను పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు అంకితం ఇస్తానని పసలేని, పనికిరాని విమర్శలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని మాజీ డిప్యూటీ సీఎం మాజీ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మసాగర్ మండలానికి సంబందించిన 14మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 14లక్షల 01వేయి 624రూపాయల విలువ గల చెక్కులను అలాగే 88మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 28లక్షల 81వేల రూపాయల విలువగల చెక్కులను మొత్తం 102మంది లబ్ధిదారులకు 42లక్షల 82వేల 624రూపాయల విలువగల చెక్కులను అందివ్వడం జరిగిందన్నారు. ప్రజాక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న నెల రోజులలోపు చెక్కులు అందే విధంగా ఎప్పటికప్పుడు దరఖాస్తులు పరిశీలించాలని అధికారులకు సూచించారు. కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఎవరికీ కూడా ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, ఒకవేళ ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఏడాదిలో 365రోజులు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఎలాంటి అవినీతి లేకుండా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ వల్ల దేవాదుల మూడవ దశలోని బాహుబలి పంపు ను ఈ నెల 27వ తేదీన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గార్లతో కలిసి ప్రారభించుకున్నట్లు తెలిపారు. అతి త్వరలో మూడవ దశను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత బిఆరఎస్ ప్రభుత్వం 5వేల కోట్లతో పూర్తి అయ్యే దేవాదులను నిర్లక్ష్యం చేసి లక్ష కోట్లతో కుంగిపోయిన కాళేశ్వరం కట్టారని ఆరోపించారు. కొంత మంది మాట్లాడుతూ కడియం శ్రీహరికి దేవాదులకు సంబంధం లేదు.కడియం శ్రీహరి దేవాదులను ఎన్నడూ పట్టించుకోలేదు అని మాట్లాడుతున్నారు. వాళ్ళను చుస్తే జాలి పడాలో, నవ్వాలో అర్థం కావడం లేదని ఏద్దేవా చేశారు. ఏనాడూ కాలువల మొఖం చూడని వారు ఈ రోజు చేసే పసలేని, పనికిరాని విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత కాలువల వెంట తిరుగుతూ ఒక్కో గ్రామానికి, ఒక్కో మండలానికి నీరు చేరే విధంగా పనులు చేయిస్తున్నని తెలిపారు. నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించాలనే సంకల్పం తో పని చేస్తున్నానని పేర్కొన్నారు. ఏడాది కాలంలో దేవాదులను పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు అంకితం ఇస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సదానందం ఎంపీడీవో అనిల్ కుమార్ అధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి కేటాయించాలి

## -మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ విజ్ఞప్తి



చెన్నారావుపేట/మార్చి29(జర్నలిస్ట్ వార్త): నర్సంపేట ఎమ్మెల్యే రాష్ట్ర సీనియర్ నేత ఏఐసీసీ సభ్యులు దొంతి మాధవరెడ్డి కి మంత్రి వర్గంలో చోటు కల్పించాలని చెన్నారావుపేట మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ అది నాయకత్వానికి విజ్ఞప్తి చేసారు.తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఆరు మంత్రి పదవులను భర్తీ చేయాలని చూస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనమైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి కేటాయించాలని 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నోవ్వయ ప్రయాసాలు ఒడిదుడుకులను అనుభవిస్తూ నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన అన్నారు.నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్ గా డిసిసిబి చైర్మన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసి పిసిసి సభ్యులుగా ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి నిబంధత క్రమశిక్షణ కు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం అహర్నిశలు కష్టపడి రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు పొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ వారు చేపట్టిన పాదయాత్రలో చురుకైన పాత్ర పోషించి 2004 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల పొత్తులో భాగంగా నర్సంపేట టికెట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంభంపాటి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయిస్తే లక్ష్మారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించాడని 2009లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి కొద్ది తేడాతో ఓటమి చవి చూసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ వచ్చారని 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దొంతి మాధవరెడ్డి కి టికెట్ కేటాయించకుండా మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల, నియోజకవర్గ ప్రజల బలమైన కోరికతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైక స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్రవ్యాప్తంగా దొంతి మాధవరెడ్డి ప్రభంజనం సృష్టించారని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ పార్టీలో చేరిన కూడ అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వతంత్ర ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని టిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానించినప్పటికీ మంత్రి పదవి ఇస్తామని కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఆఫర్లు చేసిన ఆశపడకుండా కాంగ్రెస్ పార్టీని వీడకుండా మాతృ పార్టీపై ప్రేమతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో ఢిల్లీలో చేరి తన రాజకీయ నిబద్ధతను చాటుకోవడం జరిగిందని గుర్తు చేశారు..2014 నుండి 2018 వరకు ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తూ అప్పటి అధికార పార్టీ ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన గొప్ప గొప్ప నాయకుడు దొంతి మాధవరెడ్డి 2018 ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య బస్సు యాత్రను ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముందుండి నిర్వహిస్తూ ముందుకు నడపారన్న విషయాన్ని గుర్తు చేశారు 2018 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీ కోసం నిలబడే వ్యక్తిగా గుర్తింపు పొందిన నాయకుడని దాదాపు నర్సంపేట నియోజకవర్గం ఏర్పడి 45 ఏళ్ల చరిత్రలో చేతి గుర్తుపై గెలిచిన దాఖలాలు లేకపోగా మొదటిసారి నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై గెలిచిన ఏకైక నాయకుడు దొంతి అని అన్నారు.కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానం పార్టీలు ఫిరాయింపులు చేసిన వారికి కొత్తగా వివిధ పార్టీల నుండి పదవుల కోసం పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులను ఇవ్వడం వరంగల్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడిగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని గుర్తించి మంత్రి పదవి ఇవ్వకుండా వరంగల్ ఉమ్మడి జిల్లా అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను నిరాశకు గురి చేయడం సరికాదని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో భర్తీ చేయనున్న మంత్రి పదవుల్లో అవకాశం కల్పిస్తే నిఖార్సయిన కాంగ్రెస్ నాయకుడికి గౌరవం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు..అధికారంలో ఉన్నా లేకపోయినా కార్యకర్తలను పార్టీని కంటికిరెప్పలా కాపాడుకునే ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారికి మంత్రి పదవిని కట్టబెట్టి తగిన గౌరవం ఇవ్వాలని అన్నారు.. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి ఇచ్చి నర్సంపేటకు మంత్రి పదవి వస్తుందని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు న్యాయం చేయాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు మండల ప్రజల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు.

# చిరువ్యాపారులకు గొడుగులు వితరణ



సత్తుపల్లి/మార్చి29(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లి పట్టణం లో రోడ్డు ప్రక్కన వ్యాపారం చేసుకొనే చిరు వ్యాపారులకు ఓ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం 5 స్టాండ్ గొడుగులు అందజేశారు. వీరు చుట్టుపక్కల గ్రామాల నుంచి సైకిల్ పై వచ్చి రోడ్డు పక్కన పండ్లు అమ్ముకునే పేదవారు అని, ఎండలో ఇబ్బందులు పడుతుంటే చూసి వారికి అందజేసినట్లు ట్రస్ట్ ఫౌండర్ కొనకళ్ల సుధారాణి తెలిపారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులు ఎంతో సంతోషం గా ధన్యవాదాలు తెలిపారు.

# లింగగిరిలో పౌర హక్కుల దినోత్సవం

## చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్



చెన్నారావుపేట/మార్చి29(జర్నలిస్ట్ వార్త): మండలంలోని లింగగిరి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఫణికుమార్ పాల్గొని మాట్లాడారు. గ్రామాలలోని దళితులను చిన్న చూపు చూడవద్దన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సమానమేనని సూచించారు. అనంతరం పౌర హక్కుల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, పశు వైద్యాధికారి మంజీలాల్, సిహెచ్ఓ భద్రయ్య, ఏపీవో ఈశ్వర్, గిర్దావర్ మహ్మద్ రషీద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ లో ముందస్తుగా ఉగాది పండుగ వేడుకలు



చెన్నారావుపేట/మార్చి29(జర్నలిస్ట్ వార్త): చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో శనివారం ముందస్తుగా ఉగాది పండుగ వేడుకలను విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి తయారు చేసి పంపిణీ చేశారు. అనంతరం సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది విజయగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది పండుగ రోజున కొత్త ఆశలతో ముందుకెళ్లాలన్నారు .మన జీవితంలో సుఖదుఃఖాలు సహజమన్నారు .ఉగాది పచ్చడి ఆరు రుచులతో ఉంటుందని పండుగ ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు నూతన ఆశయాలతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అ%శీ%డెం కరుణాకర్ రెడ్డి. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముగిసిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు



పర్వతగిరి/మార్చి29(జర్నలిస్ట్ వార్త): మండలంలోని కొంకపాక గ్రామంలో మండల స్థాయి కల్చరల్ అండ్ యూత్ స్పోర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా దాతల సహకారంతో 20 రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. చివరి రోజు ఫైనల్ మ్యాచ్ కొంకపాక, సంగెం జట్లు తలపడగా సంగెం విజయం సాధించింది. మొదటి బహుమతి (దాత) రాయబారపు వివేక్ చేతుల మీదుగా సంగెం జట్టుకు 15000 రూపాయలు షీల్డ్ ఇచ్చారు. రెండవ బహుమతి కొంకపాక జట్టుకు దాతలు మాజీ ఎంపీటీసీ కరిమిల్ల మోహన్ రావు, చిట్టిమల్ల వెంకటేశ్వర్లు, కొయ్యాడ రాజు, బొక్కల ప్రమోద్, అలకుంట దేవేందర్ 10000 రూపాయలు షీల్డ్ అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కట్టమైసమ్మ తల్లి గుడి ప్రారంభం



పర్వతగిరి/మార్చి29(జర్నలిస్ట్ వార్త): మండలంలోని జమల్ పురం గ్రామంలో చెరువు కట్టపై గ్రామ మాజీ సర్పంచ్ పిడుగు రేణుక సాయిలు ఆధ్వర్యంలో నిర్మించిన గుడి శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కారింగుల అరవింద్, బండి దేవేందర్, దుడ్డ రాకేష్, తోపుచెర్ల సంపత్ రావు, లాదెళ్ల సదయ్య, బండి ఐలయ్య, గోపరాజు హరీష్, బండి దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

# అన్నారంలో ఇఫ్తార్ విందు



పర్వతగిరి/మార్చి29(జర్నలిస్ట్ వార్త): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నారం షరీఫ్ దర్గా వద్ద ముస్లిములకు మాజీ సర్పంచ్ జడల పద్మ కృష్ణ శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. జడల కృష్ణ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాల కుల సంఘం పెద్దమనుషుల ఏకగ్రీవ ఎన్నిక



పర్వతగిరి/మార్చి29(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండల కేంద్రం అల్లూరి కాలనీ మాల కుల సంఘం పెద్దమనుషులను నాదారపు నర్సయ్య, చీదురు మల్లేష్ లను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కుల పెద్దమనిషిగా వ్యవహరించిన చీదురు కిష్టయ్య అనారోగ్య కారణం వల్ల మృతి చెందడంతో సంఘం పెద్దమనుషులను మరల ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పెద్దమనిషి చేదురు మల్లేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలు నిర్వీర్యం చేయనని, కుల సంఘానికి సంబంధించిన ఏ విషయమైనా అందరితో చర్చించి, ముఖ్యంగా యువకుల సహాయ, సహకారాలు, సలహాలు ఉపయోగించుకొని ముందుకు వెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల రాజు, నాగుల బాబు, చీదురు తిరుపతి, తాటి మల్లయ్య, శంకర్, ప్రవీణ్, యాకయ్య, వెంకన్న, రాజు, సారంగపాణి, ఉప్పలయ్య, నవీన్, వెంకన్న, మల్లయ్య, వెంకటయ్య, పళ్ళ వెంకన్న, నరసయ్య, రాములు, లచ్చన్న,, హెళలు, కాలనీవాసులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనకు ప్రత్యామ్నాయంగా ఆవిర్భవించింది తెలుగుదేశం పార్టీ





సత్తుపల్లి/మార్చి29(జర్నలిస్ట్ వార్త):సుదీర్ఘ కాంగ్రెస్ పాలనకు ప్రత్యామ్నాయంగా తెలుగుదేశం పార్టీ పుట్టిందని ఆ పార్టీ నాయకులు పొట్రు రామారావు, సరస్వతి అన్నారు.శనివారం టిడిపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సత్తుపల్లిలో మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం తెలుగు ప్రజలకు ఏకైక ఆశాదీపం తెలుగుదేశం పార్టీ అని అన్నారు. పార్టీ ఆవిర్భావం తర్వాత పది సార్లు ఎన్నికలు జరగగా ఆరుసార్లు పార్టీ అధికారంలో ఉందని నాలుగుసార్లు ప్రతిపక్షంలో ఉందన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రమును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణలో ముందస్తుగా ఉగాది సంబరాలు





సత్తుపల్లి/మార్చి29(జర్నలిస్ట్ వార్త): సంస్కృతికి ప్రతిరూపంగా నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్, సత్తుపల్లి బ్రాంచ్‌లో ముందస్తుగా శనివారం ఉగాది వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉత్సాహపూర్వక వాతావరణంలో విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో ముచ్చటగా మెరిసిపోతూ వేడుకలకు వన్నె తెచ్చారు.ఈ సందర్భంగా ఎజీమ్ రాంకి, ఆర్ ఐ క్రాంతి, ప్రిన్సిపాల్ రామ్ మూర్తి , కోఆర్డినేటర్లు ప్రవీణ్, వినోద లక్ష్మి , నీలిమ, రవీంద్ర , వైస్ ప్రిన్సిపల్స్ రమ్య, అనూష విద్యార్థులకు తమ హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.ఉపాధ్యాయులు తమ శుభాభినందనలతో వేడుకలను మరింత మరపురాని వారంగా మార్చారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, సంప్రదాయ ఆచారాలను అనుసరించి ఉగాది పచ్చడిని ఆస్వాదించారు. పండుగ ప్రత్యేకతను తెలియజేసే విధంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

జర్నలిస్ట్ వార్త
RNI NO: TELTEL/2023/87607
ఆదివారం 30 మార్చి 2025

## రాజీవ్ యువ వికాసం గడువు పొడిగించాలి



పర్వతగిరి/మార్చి29(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ యువ వికాస పథకానికి ఏప్రిల్ 5వ, తేదీ వరకు ప్రభుత్వం చివరి గడువు పెట్టింది. శనివారం మరో 15 రోజులు పొడిగించాలని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ యువ వికాస పథకానికి యువతీ యువకులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించడంతో దరఖాస్తుదారులు కులం, ఆదాయం, నివాసం సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారులకు మీసేవ కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యం మూలంగా సకాలంలో సర్టిఫికెట్ లు అందించకుండా కాలయాపన చేయడంతో రాజీవ యువ వికాస పథకానికి దరఖాస్తులు చేసుకునే దరఖాస్తుదారులు, ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాన్ని ప్రకటించినప్పటి నుండి సంబంధించిన సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులను, మీ సేవ కేంద్రాలలో స్టేషనరీ సరిగా లేకపోవడంతో మీసేవ కేంద్రాల నిర్వహకులు దరఖాస్తు దారులకు సరైన సమాధానం చెప్పకుండా సంబంధిత తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లండి అనడం, తహశీల్దార్ కార్యాలయం వారు మీసేవ కేంద్రాలకు వెళ్ళమనడం ఇలా ఒకరిపై మరొకరు చెప్పుకుంటూ దరఖాస్తుదారులను తిప్పుతున్నారు. రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించిన సర్టిఫికెట్లు సకాలంలో అందే అవకాశం లేనందున రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంతో రాజీవ యువ వికాస గడువు పెంచవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మైనార్టీల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి. -ముస్లిమ్ సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు.**

**-ఇఫ్తార్ విందు లో పాల్గొన్నరాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ**



వరంగల్/మార్చి29(జర్నలిస్ట్ వార్త) మైనార్టీల సంక్షేమ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వరంగల్ ఎల్ బి నగర్ లోని ఏ1 ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మంత్రితో పాటు మాజీ ఎం ఎల్ సి కొండ మురళీధర్ రావు, నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖోస్రో పాషా, హాజరైనారు ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముందుగా ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షలను విరమింపజేశారు.అనంతరం మంత్రి కొండ సురేఖ ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని, ముఖ్యంగా పలు రంగంలో ప్రతిభ చాటిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రభుత్వం కలిపిస్తున్న అవకాశాలను అన్ని వర్గాల ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముస్లింలకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని, నెలరోజులపాటు ఉపవాస దీక్షలు చేయడం చెప్పుకోదగ్గ విషయమని కొనియాడారు.మాజీ ఎం ఎల్ సి కొండ మురళీధర్ రావు, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, రాష్ట్ర హజ్ కమిటీ.చైర్మన్ ఖోస్రో పాషా



ప్రసంగించిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఫుర్ ఖాన్, కావేటి కవిత, సునీల్ జోషి, పోశాల పద్మ, మరిపల్ల రవి, చింతాకుల అనిల్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, డి పి ఆర్ ఓ ఆయూబ్ అలీ ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం పురుషులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల, వయోవృద్ధుల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా దేవి**



వరంగల్/మార్చి29(జర్నలిస్ట్ వార్త):దివ్యాంగుల, వయోవృద్ధుల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా దేవి అన్నారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం దివ్యాంగుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.మొత్తం దరఖాస్తులు (09) రాగా అవి డిఆర్డిఓ- 04,డి డబ్ల్యు ఓ- 02,జడ్పీ సీఈవో - 03 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలపై వచ్చిన దరఖాస్తులు పై ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ జి.సంధ్యారాణి , డిఆర్ఓ విజయలక్ష్మి , డి ఆర్ డి ఓ జె . కౌసల్య దేవి డి డబ్ల్యు ఓ బి. రాజమణి తదితరులు ఉన్నారు.

## ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు

**-జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య**



హన్మకొండ జిల్లా/మార్చి29(జర్నలిస్ట్ వార్త):
జిల్లా ప్రజలకు నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా శనివారం హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ జిల్లా ప్రజలందరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, ప్రజల జీవితాల్లో విజయాలు, సంపదలు, సంతృప్తి సమృద్ధిగా సమకూరాలని, యువత కొత్త ఆశయాలు, ఆలోచనలతో ముందుకు సాగాలని, జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## మార్చి 31న పని చేయనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు




మార్చి29(జర్నలిస్ట్ వార్త)::రాష్ట్రంలో మార్చి 31వ తేదీన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. మార్చి 31న సెలవు దినంగా ప్రకటించినప్పటికీ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేయాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఎల్ఆర్ఎస్ అమలులో భాగంగా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించింది.ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25 శాతం రాయితీ ఇవ్వనుంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించింది. మార్చి 31వ తేదీ లోగా ఫీజు చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపింది.అయితే, మార్చి 30, 31 సెలవు దినాలు కావడంతో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపునకు వీలు కల్పించేందుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పని చేసేందుకు అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రజల నుంచి కూడా విజ్ఞప్తులు వచ్చాయి.

---

# ఉగాది పచ్చడి పరమార్థం

# యువత తెలుసుకోవాలి

**- షడ్రుచుల సమ్మేళనమే జీవితం - ఉగాదికి తెలుగు లోగిళ్లు ముస్తాబుకు సిద్ధం**

**మార్చి29(జర్నలిస్ట్ వార్త):**

**ఉగాది పండుగ పర్వదినం సంతోషాలను తీసుకొని రానే వస్తుంది. తెలుగు సంవత్సరాది ఉగాది ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులో నింపాలని తెలుగు ప్రజలు ఆశిస్తున్నారు.**

**ఈ పండుగ ప్రత్యేకత**

**ఉగాది పచ్చడి గురించి తప్పకుండా యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ పరమార్థాన్ని తెలుసుకుంటే జీవితం సాఫీగా ముందుకు సాగిపోతుంది.**

**తెలుగు సంవత్సరాదికి సరిగ్గా వారం సమయం ఉంది. రాబోయే విశ్వావసు ఏడాది కోసం తెలుగు లోగిళ్ళు సన్నద్ధమవుతున్నాయి. మార్చి 30వ తేదీన ఉగాది పండగను జరుపుకోనున్నారు. ఇక ఉగాది అనగానే అందరికీ మొదట గుర్తొకు వచ్చేది ఉగాది పచ్చడి**

అయితే ఈ పచ్చడిని అందరూ రుచి చూస్తారుగానీ ఎందుకు అన్నది మాత్రం చాలా మంది యువత కు తెలియదు.

యువతరం ఈ ఉగాది పచ్చడి వెనకున్న పరమార్థం తప్పక తెలుసుకోవాలని పండితులు చెబుతున్నారు. ఉగాది పచ్చడి అనేది జీవితంలోని అనుభవాలను సూచిస్తుందని అంటున్నారు. అందులో వేసే ఒక్కో రుచికి, జీవితంలోని ఒక్కో భావానికి ప్రతీక అని చెబుతున్నారు. అందుకే ఉగాది పచ్చడిలోని షడ్రుచుల (6 రుచులు) అర్థం తెలుసుకుంటే జీవిత పరమార్థం అర్థమైనట్టేనని అంటున్నారు. మంచి లక్ష్యంతో ముందుకు సాగుతారని అంటున్నారు.

### తీపి (బెల్లం)

ఉగాది పచ్చడిలో ముఖ్యంగా వినియోగించే పదార్థాల్లో మొదటిది బెల్లం. ఇది నోటికి తీపిని అందించడమే కాదు, జీవితంలోని తీపిని గురించి కూడా చెబుతుంది. జీవితంలో సంతోషం, విజయాలు ఉంటాయి. అవి దక్కినప్పుడు వాటిని ఆస్వాదిస్తూ కృతజ్ఞతతో ముందుకు సాగాలి. ఆనందకరమైన క్షణాలను ఇతరులతో పంచుకోవాలి.చేదు (వేప పువ్వు) :ఉగాది పచ్చడిలో కచ్చితంగా వాడాల్సింది వేపపువ్వు. ఇది జీవితంలో ఎదురయ్యే బాధలు, కష్టాలు, దు:ఖాలకు గుర్తు. మనిషి జీవితంలో కష్టాలు అత్యంత సహజం. తీపిలాంటి సంతోషకరమైన సందర్భాలతోపాటు



చేదులాంటి బాధలూ ఉంటాయని దీనర్థం. అందుకే ఎలాంటి బాధలు, కష్టాలు ఎదురైనా కుంగిపోకుండా ముందుకు సాగాలనే అంతరార్థం ఇందులో ఉంటుంది.

### పులుపు (చింతపండు) :

ఉగాది పచ్చడిలో పులుపు కోసం చింతపండును ఉపయోగిస్తారు. ఈ పులుపు రుచి కాసేపటి తర్వాత విసుగును కలిగిస్తుంది. జీవితంలో కూడా ఒడిదుడుకులు, కష్టనష్టాలు వచ్చినప్పుడు వాటిని భరించలేక అసహనానికి గురవుతుంటారు. సమస్యలపై విసుక్కుంటూ ఉంటారు. ఇలాంటప్పుడే సహనంతో, ఓర్పుతో భరిస్తూ నిరుత్సాహపడకుండా ముందుకు సాగాల్సి ఉంటుంది. ఈ విషయాన్నే ఉగాది పచ్చడిలోని పులుపు సూచిస్తుందని పండితులు చెబుతున్నారు.

### కారం కోపానికి నిదర్శనం

ఉగాది పచ్చడిలో కారం కూడా వినియోగిస్తారు. ఇది కోపానికి నిదర్శనం. జీవితంలో మనం కోపగించుకోవడం, ఇతరుల కోపానికి గురికావడం సహజం. ఇలాంటి పరిస్థితుల్లో సంయమనం కోల్పోకూడదనేది ఇక్కడ అంతరార్థం. అంతేకాకుండా కఠినపరిస్థితులకు ఇది సంకేతం. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచిస్తుంది. 5. ఉప్పు :ఇది ఉత్సాహానికి, ఆసక్తి నిదర్శనం. కూరలో ఎన్ని ఉన్నా ఉప్పులేకుంటే దాన్ని తినడానికి ఎవ్వరూ ఉత్సాహం, ఆసక్తి చూపించరు. ఇదే విధంగా జీవితంలోనూ కొత్త విషయాలు నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతూ ఉత్సాహంగా ముందుకు సాగిపోవాలనే అంతరార్థం ఉప్పులో ఉంటుందని చెబుతున్నారు. అందుకే ఉగాది పచ్చడిలో ఉప్పు వేస్తారట.

### వగరు (మామిడి)

దీన్ని సవాళ్లకు పర్యాయపదంగా వాడుతారు. జీవితంలో చాలా సార్లు సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాంటప్పుడు యుద్ధరంగం లాంటి జీవితంలో సమర శంఖం పూరించాలే తప్ప, పారిపోకూడదని ఈ రుచి తెలుపుతుందట. ఎలాంటి కఠిన సవాళ్లనైనా ఎదిరించి గెలుపు బాటలో సాగిపోవాలని ఇది సూచిస్తుంది.ఇలా ఈ ఆరు రుచుల అంతరార్థాన్ని అర్థం చేసుకుంటే ఎవ్వరైనా జీవితంలో ముందుకు సాగుతారని పండితులు చెబుతున్నారు.





## క్షమించండి.. కన్నప్ప వాయిదా తప్పడం లేదు

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప సినిమా మరోసారి వాయిదా పడింది. వీఎఫ్ఎక్స్ కారణంగా సినిమా రిలీజ్ ఆలస్యం అవుతోందని విష్ణు సోషల్ మీడియాలో వెల్లడించాడు. చెప్పిన సమయానికి రావడం లేదని, అందుకు మన్నించాలని కోరాడు. 'అత్యున్నత విలువలతో కన్నప్ప సినిమాను మీ ముందుకు తీసుకురావాలని మేము ఎంతగానో ప్రయత్నిస్తున్నాం. అయితే కొన్ని కీలక సన్నివేశాలకు ఇంకా వీఎఫ్ఎక్స్ చేయాల్సి ఉంది. దీనికి మరికొంత సమయం పడుతుంది. ఫలితంగా సినిమా రిలీజ్ కాస్త ఆలస్యం అవుతుంది. మీరందరూ పరిస్థితి అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాము. శివ భక్తుడైన కన్నప్ప సినిమా చరిత్రను మీ ముందుకు తీసుకురావడానికి చిత్రయూనిట్ విశేషంగా కృషి చేస్తోంది. త్వరలోనే కొత్త రిలీజ్ డేట్ ప్రకటిస్తాం అని ఓ నోట్ షేర్ చేశాడు. విషయానికి వస్తే.. మంచు విష్ణు శివ భక్తుడు కన్నప్పగా నటించాడు. అక్షయ్ కుమార్ శివుడిగా, కాజల్ అగర్వాల్ పార్వతీదేవిగా యాక్ట్ చేశారు. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌బాబు, ప్రభాస్, శరత్ కుమార్, మోహన్ లాల్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రల్లో నటించారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్ బాబు నిర్మించారు. నిజానికి గతేడాది డిసెంబర్‌లో కన్నప్ప రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ పుష్ప 2 ఆగమనంతో వెనకడుగు వేసి మార్చికి రిలీజ్ చేస్తామన్నారు. అనంతరం ఏప్రిల్ 25న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు అనుకున్న సమయానికి రాలేమంటూ మరోమారు వాయిదా వేశారు.



## పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి పూనకాలే..!

ఒకప్పుడు పవన్ కళ్యాణ్ కనీసం ఏడాదికి అయిన ఒక సినిమా రిలీజ్ చేస్తూ ఉండేవారు. కాని ఆయన రాజకీయాలలోకి వచ్చాక సినిమాల సంఖ్య తగ్గించారు. ఇక ఉపముఖ్యమంత్రి బాధ్యత దక్కించుకున్న తర్వాత పవన్ కళ్యాణ్ సినిమాలు చేస్తారా లేదా అనే సందేహం కూడా అభిమానులలో కలుగుతుంది. అయితే ఇప్పుడు అభిమానులు అందరు కూడా ఓజీ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీకి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. సుజిత్ దర్శకత్వంలో తనకిష్టమైన సబ్జెక్ట్ ఓజీ కాగా, ఈ మూవీ 50 శాతం షూటింగ్ ఎన్నికలకి ముందే పూర్తి చేశారట. ఇక ఇప్పుడు పవన్ ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి ఈ సినిమా కోసం కాల్షీట్స్ కేటాయించడం కష్టం అవుతుంది. హరిహర వీరమల్లు విడుదలైన తర్వాత ఓజీకి కాల్షీట్లు కేటాయించి సెప్టెంబరులో విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారు. మే-జూన్ నెలల్లో 25 రోజుల షెడ్యూల్‌తో షూటింగ్‌ని ముగించాలని నిర్మాతలు భావిస్తున్నారట. మరోవైపు ఈ సినిమాని సెప్టెంబర్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని మేకర్స్ అనుకుంటున్నారట. ఈ విషయం ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుండడంతో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ప్రియాంక మోహన్ నాయికగా నటిస్తోంది. ఇమ్రాన్ హష్మి విలన్. సుజిత్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దానయ్య భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఓజీ సినిమానే పవన్ కళ్యాణ్ చివరి సినిమానా లేదంటే ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం కూడా చేస్తారా అనేది తెలియాల్సి ఉంది. సనాతన ధర్మంపై దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ప్రచారం చేయాల్సిన బాధ్యతలు పవన్ కళ్యాణ్‌కి ఉండగా, రానున్న రోజులలో ఆయన మరింత బిజీ కానున్నారట.



## పెళ్లిపై త్రిష హింట్ ఇచ్చిందా

### ఆ పోస్ట్‌తో అందరిలో అనేక అనుమానాలు!

చెన్నై చంద్రం త్రిష ఇప్పటికి సింగిల్‌గానే ఉంది. ఆమె తోటి హీరోయిన్స్ అందరు పెళ్లి పీటలు ఎక్కుతుండగా, త్రిష మాత్రం ఆ ఊసే ఎత్తడం లేదు. కాకపోతే అప్పుడప్పుడు మాత్రం తాను పెళ్లి చేసుకోబోతున్నట్టుగా హింట్ ఇస్తుంది. సినిమాలు తప్పితే ఇతర విషయాల గురించి పెద్దగా పట్టించుకోని త్రిష గురించి అప్పుడప్పుడు అనేక ప్రచారాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా ఆమె పెళ్లి విషయంలో తరచూ ఏదో ఒక వార్త వినిపిస్తూనే ఉంటుంది. సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన ఫొటోలు అభిమానులకి అనేక అనుమానాలు కలిగిస్తూ ఉంటాయి. త్రిష తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ట్రెడిషనల్ ఫొటో షేర్ చేసింది. అందులో ఆమె ఆకుపచ్చ రంగు చీర ధరించి, శారీ కలర్ కు మ్యాచింగ్ గా మెడలో నెక్లెస్, చేతికి ఉంగరం ధరించి అచ్చం అతిలోక సుందరిలా కనిపించింది.ఇక ఆ ఫొటోకి ' ప్రేమ ఎల్లప్పుడూ గెలుస్తుంది' అని క్రేజీ క్యాప్షన్ ఇచ్చింది. త్రిష పోస్ట్‌తో అందరిలో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆమె నిజంగా పెళ్లి చేసుకుంటుందా, ఆమె తన అభిమానులకి ఏం చెప్పాలని అనుకుంటుంది. త్రిష పెళ్లికి సమయం ఆసన్నమైందా అని అభిమానులు రకరకాలుగా ముచ్చటించుకుంటున్నారు. ఇక తెలుగు, తమిళ్ భాషల్లో స్టార్ హీరోయిన్ గా రాణించిన త్రిష టాలీవుడ్ లో త్రిష దాదాపు అందరు హీరోల సరసన నటించి మెప్పించింది. చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ లతోనే కాకుండా మహేష్ బాబు, పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ లతో కూడా నటించి మెప్పించింది. ఈ మధ్య కాలంలో త్రిష టాలీవుడ్ కు దూరంగా ఉంటుంది. ఎక్కువగా ఆమె తమిళ్ సినిమాల పైనే ఫోకస్ పెట్టింది. మొన్నామధ్య పొన్నియన్ సెల్వన్ సినిమాలో నటించి మంచి హిట్ అందుకుంది. ఇప్పుడు తెలుగులో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న విశ్వంభర సినిమాతో టాలీవుడ్‌కి రీఎంట్రీ ఇస్తుంది. ఈ సినిమా తర్వాత త్రిష మళ్లీ టాలీవుడ్‌లో బిజీ కానుందా అనే అభిప్రాయం అభిమానులలో కలుగుతుంది. 1999లో నటిగా కెరీర్ స్టార్ట్ చేసిన త్రిష దాదాపు 15 సంవత్సరాలపాటు హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో 70కిపైగా సినిమాల్లో నటించింది ఈ అందాల ముద్దుగుమ్మ. 26 సంవత్సరాలుగా తన కెరీర్‌ను సక్సెస్‌ఫుల్‌గా కొనసాగిస్తున్న త్రిష చేస్తున్న పలు సినిమాలు ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయి. ఇప్పుడు త్రిష వయస్సు 41 కాగా, ఆమె ఎప్పుడు పెళ్లి చేసుకుంటుందా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొదటి సినిమాలో త్రిష ఎలాంటి ఫిజిక్‌తో కనిపించిందో ఇప్పటికీ దాన్నే మెయిన్‌టెయిన్ చేస్తుంది.

## ఆ కొద్ది మందిలో నేనున్నా.. అది నా అదృష్టం



కథా బలమున్న చిత్రాల్లో నటిస్తూ తెలుగు సినిమా అభివృద్ధిలో ఒక స్టార్ హీరోగా తన వంతు కృషి చేస్తానని అన్నారు హీరో విజయ్ దేవరకొండ ఢిల్లీలో ఓ మీడియా సంస్థ నిర్వహించిన 'వాట్ ఇండియా థింక్స్ టుడే' కార్యక్రమంలో గెస్ట్ గా పాల్గొన్నారు విజయ్ దేవరకొండ. హీరోగా తన సక్సెస్, గ్లోబల్ గా తెచ్చుకున్న గుర్తింపు, పాన్ ఇండియా ట్రెండ్ లో టాలీవుడ్ క్రియేట్ చేస్తున్న సెన్సేషన్ వంటి అంశాలతో పాటు తన కొత్త సినిమా "కింగ్ డమ్" విశేషాలు ఈ కార్యక్రమంలో తెలిపారు. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ - హీరోగా గ్లోబల్ గుర్తింపు తెచ్చుకోవడం, ఇంతమంది అభిమానం పొందడం మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. ఎంతోమంది ప్రతిభావంతులు ఉన్నా, ఏ కొద్ది మందికో దక్కే అవకాశమిది. మనం అన్నిసార్లూ సక్సెస్ ఫుల్ సినిమాలు చేయకపోవచ్చు. కానీ ప్రతి సందర్భంలో ప్రేమించే ఫ్యాన్స్ ఉండటం నా అదృష్టం. స్టార్ గా ఎదిగిన తర్వాత నాలో కలిగిన ఫీలింగ్ ఒక రిలీఫ్ లాంటిది. మనం సాధించాల్సింది సాధించిన తర్వాత దక్కే సంతృప్తి అది. ఇప్పుడున్న టెక్నాలజీలో ప్రపంచం చాలా చిన్నదైంది. మనం డ్రామాస్ చూస్తున్నాం, కొరియన్ బీటీఎస్ ను ఇష్టపడుతున్నాం. అలాంటప్పుడు సౌత్ సినిమాను నార్త్ ప్రేక్షకులు అభిమానించడంలో ఆశ్చర్యం లేదు. సక్సెస్, ట్రెండ్ అనేది ఒక సర్కిల్ అయితే అందులో ఇప్పుడు టాలీవుడ్ వంతు వచ్చింది. రేపు మరో ఇండస్ట్రీ లీడ్ తీసుకోవచ్చు. మన దగ్గర ప్రతిభావంతులైన దర్శకులు ఉన్నారు. నేను ప్రతి ఒక్కరితో వర్క్ చేయాలని అనుకుంటున్నా. దర్శకులు నాగ్ అశ్విన్, తరుణ్ భాస్కర్, సందీప్ రెడ్డి వంగా తమ మొదటి సినిమా నాతో చేశారు. ఇవాళ నేనిక్కడ ఉన్నానంటే వారి కాంట్రిబ్యూషన్ ఎంతో ఉంది. రాజమౌళి గారు బాహుబలి తీసినప్పుడు అదొక పెద్ద రిస్క్. దాని ఫలితం ఎలా ఉంటుందో తెలియదు కానీ సాహసం చేశారు. ప్రతి ఇండస్ట్రీ ఇలాంటి స్ట్రగుల్ పడాలి. అప్పుడే ట్రెండ్ క్రియేట్ చేయగలదు. నా కొత్త సినిమా "కింగ్ డమ్" టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. తెలుగులో తారక్ అన్న, తమిళంలో సూర్య, హిందీలో రణ్ బీర్ కపూర్ తమ వాయిస్ లతో మా టీజర్ ను మరింత ఎఫెక్టివ్ గా చేశారు. వారి వాయిస్ వల్ల మా టీజర్ ఇంకా బాగా ఆడియెన్స్ కు రీచ్ అయ్యింది. ప్రేక్షకులకు సరికొత్త కథలు చెప్పాలి, టాలీవుడ్ సక్సెస్ లో నా వంతు కృషి చేయాలని ప్రయత్నిస్తున్నా. అన్నారు.